న్యూజెర్సీ కథల పోటీలో
సాధారణ ప్రచురణకు
స్వీకరించిన కథ!

# మొక్కుబడి

## ఆ వేళ ఉదయం—

నిద్ర లేచేసరికి ఎదురింటి పాకలో వుంటున్న ముసలయ్య హడావిడిగా కన్పించాడు.

అతను వసారాలో కట్టి వున్న మేకపిల్లకి స్నానం చేయిస్తున్నాడు– తర్వాత దాని ఒంటికి పసుపుగాసి ముఖాన బొట్టు పెట్టేడు.

నేను కుతూహలంగా చూస్తున్నాను మంచం మీంచి లేవకుండానే.

సాంబ్రాణి ధూపం వేశాడు దానికి!

"ఏంటి ముసలయ్యా చేస్తున్నావు?" అడిగానతన్ని.

"ఈ పొద్దు మనూరి పండగ బాబూ! అమ్మోరి పండగ! ఎనకటేకి మా సంటోడికి నిమ్మళం లేకపోయింది– దీన్ని అమ్మోరికి మొక్కుకున్నాను..." మేకపిల్ల మెడకి వేపకొమ్మలు కడ్తూ చెప్పాడు.

నాకర్థమైంది సంగతేమిటో!

"మీరు కూడా రావాల సాయంత్రం గుడి కాడకి. బలే సందడిగా వుంటుద్దిలే!" అంటూ హడావిడిగా ఊళ్ళోకి పోయాడు.

అప్పుడు జ్ఞాపకం వచ్చింది నాకు–

ఆర్నెల్ల క్రితం– అతను ఒక సాయంత్రం సంత నుండి ఆ మేకపిల్లని తెచ్చి ఎదురుగా వున్న పశువుల కొట్టాంలో కట్టడం.

ప్రతి రోజూ లేవగానే అది నాకు కన్పిస్తూ వుండేది. నా దగ్గర చేరికైంది కూడా.

నేనా ఊరు సింగిల్ టీచర్‌గా వచ్చి సంవత్సరం దగ్గరవుతుంది. బాగా మారుమూల గ్రామం. జనాభా అంతా కలిసి రెండు మూడొందల్లోపే వుంటుంది. బస్సెక్కాలంటే అథమం పది కిలోమీటర్లయినా నడవాలి. చుట్టూ కొండలు, అడవి. ఆ ఊరికి పాఠశాల వచ్చి రెండు మూడు సంవత్సరాలవుతున్నా ఏ ఉపాధ్యాయుడూ అక్కడ పట్టుమని పది రోజులైనా పని చేయలేదు! నాకే బాదరబందీ లేకపోవడంతో ఆ ఊళ్ళోనే వుండి కాలక్షేపం చేస్తున్నాను. అందరికీ నేనంటే గౌరవం, అభిమానం వుంది.

ఆ మేకపిల్ల వంక చూశాను. మెడలోని వేప మండల్ని కొరుకుతూందది. ఈ ఆర్నెల్లలో కాస్త కండ పట్టింది.

'మే' అమాయకంగా అరుస్తూందది. ఇంకొన్ని గంటల్లో అమ్మవారి పేరు చెప్పి– ఆ అమాయక ప్రాణిని... తరువాత ఆలోచించలేకపోయాను. మనసు బాధగా మూలిగింది.



దానివంకే చూస్తున్నాను– నల్లగా నిగనిగ మెరుస్తూందా నీరెండలో!

నాకు జాలి వేసింది దాన్ని చూసి! అయ్యో పాపం అనిపించింది నాకు– ఇన్నాళ్ళూ పెంచి దాన్నిప్పుడు చేతులారా చంపేయడం!

నా మనసు విలవిలలాడింది. దగ్గరకు వెళ్ళి దాని శరీరం చేత్తో నిమిరాను– మెన్నగా మెత్తగా వుంది.

సున్నితమైన దాని మెడను క్రూరంగా ఒక్క వేటుతో... మరింక ఊహించలేకపోయానా దృశ్యాన్ని.

కడుపులో దేవినట్లయింది నాకు!

స్కూలుకి వెళ్ళాను ఆలోచిస్తూనే. ఆ పూట పిల్లలెవరూ బడికి రాలేదు. మామూలు రోజుల్లోనే ప్రతి రోజూ ఇళ్ళకు పోయి పిలిస్తే గాని ఎవరూ బడికి రారు.

ఇంతలో అటుగా పోతున్న చలపతి కనిపించాడు. చలపతి ఊరు కూడా నా స్వగ్రామం దగ్గరలోనే– పదో తరగతి వరకు చదివేడు. మలేరియా డిపార్టుమెంట్‌లో డైలీవేజెస్ మీద పనిచేస్తున్నాడక్కడ. నా దగ్గరకు అప్పుడప్పుడు వచ్చిపోతుంటాడు.

పిలిచానతన్ని–

"ఏంటి గురూగారూ! పండగ పూట బడి తెరిచారు!" వస్తూనే అడిగాడు.

—మణిపాత్రుని
రామకృష్ణారావు

---


ప్రముఖుల
ప్రేమాయణాలు

## బెనిటో ముస్సోలిని

ఇటలీ నియంత బెనిటో ముస్సోలిని (1883-1945)కి మూఢ నమ్మకాలుఎక్కువగా వుండేవి. గూనివాళ్ళు, అంగవైకల్యం వాళ్ళు ఎదురుపడితే చచ్చేంత భయపడేవాడు. రోజువారీ స్నానం చేయడానికి బద్ధకించేవాడు. పక్షం రోజులకు గాని దుస్తులు మార్చుకునేవాడు కాదు.

ముస్సోలిని సెక్సు జీవితం 16 సంవత్సరాల వయస్సులో ఒక వేశ్య దగ్గరకు వెళ్ళడంతో ప్రారంభం. 18 సంవత్సరాల వయస్సులో ఒక ఆడపిల్ల తన కోర్కె తీర్చలేదని ఆ పిల్లను కత్తితో గాయపర్చుతాడు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రోజుల్లో తను అద్దెకు వుండే ఇంటి యజమాని భార్యను వలలో వేసుకుంటాడు. ఆవిడ ముస్సోలిని అంటే పడి చచ్చేది. ముస్సోలిని మరెవరైనా ఆడవాళ్ళతో మాట్లాడడం కూడా సహించేదికాదు. అంతేగాక ముస్సోలిని నోట్ పుస్తకాలలో పాఠ్యాంశాలకు సంబంధించి ఏమైనా ఆడవాళ్ళ పేర్లు కనబడితే వాళ్ళు ముస్సోలిని ప్రియురాళ్ళు కాబోలనుకుని ఆ కాగితాలు చించి పోగులు పెట్టేది. ముస్సోలిని రాజకీయాలలో ప్రవేశించిన తర్వాత ఏంగ్లికా అనే రాజకీయ కార్యకర్తను ప్రేమించాడు. అయితే, ఆ పిల్ల ముస్సోలిని నిజాయితీ శంకించి అతడిని తిరస్కరించింది.

ఇవన్నీ అయింతర్వాత ముస్సోలిని రాఖేలి అనే పిల్లను ప్రేమించాడు. ఆ పిల్ల ముస్సోలిని తండ్రి షాపులో పనిచేసే పని పిల్లే. ముస్సోలిని తత్వం తెలిసిన రాఖేలి తల్లి తన పిల్లను పెళ్ళి చేసుకోవాలని లేకపోతే వట్టి ప్రేమ వ్యవహారం కొనసాగడానికి వీల్లేదని పట్టుపట్టడంతో ముస్సోలిని రాఖేలిని పెళ్ళి చేసుకోక తప్పలేదు. ఏదిఏమైనా సంసారం బాగానే సాగిందని చెప్పాలి. ముస్సోలిని పురుష అహంకారంతో భార్య తన దేశ...



[illegible] విషయం చెప్పాను. మొదట తటపటాయించినా తర్వాత ఒప్పుకున్నాడు.

సాయంత్రం అయింది.

ఊరంతా హడావిడిగా వుంది! అందరూ గుడివేపు ఊరేగింపుగా వెళ్తున్నారు!

ముందుగా ఇద్దరాడవాళ్ళు నడుస్తున్నారు. ఒంటినిండా పసుపు రాసుకున్నారు. ముఖాన పెద్ద కుంకుమ బొట్టు- ఊగి పోతున్నారు. వారిని పట్టడం ఎవరికీ సాధ్యం కావడం లేదు. వారి ముందు డప్పులు- ఎవరో సాంబ్రాణి పొగవేస్తున్నారు!

ఆ ఇద్దరి వెంట నెమ్మదిగా కదుల్తున్నారు గ్రామస్తులంతా!

ఆ స్త్రీల చేతుల్లోని వేపమండలు గాలిలో ఊగుతున్నాయి! జుత్తు ముడులు వీడి వారి ముఖాల మీద చిందర వందరగా పడి వుంది. కొందరాడవాళ్ళు ఎదురొచ్చి వాళ్ల తలల మీద కుండలతో నీళ్ళు గుమ్మరిస్తున్నారు!

జనం అంతా గుడి దగ్గర చేరారు-

డప్పు వాయిద్యాలతో ఆ ప్రదేశం మార్మోగిపోతోంది. సాంబ్రాణి వాసన చుట్టూ అలుముకుంది. అందరూ అమ్మవారికి మొక్కుబడులు చెల్లిస్తున్నారు.

నేను, వలపతి నిల్చొని చూస్తున్నాం.

ముసలయ్య మేకపిల్లని తీసుకు వచ్చాడు గుడి దగ్గరకు. దాన్ని అక్కడున్న చెట్టుకొమ్మకి కట్టాడు. అది మనుషుల్ని చూసి బెంబేలు పడిపోతోంది!

ఇంతలో—

నా ప్రక్కనున్న వలపతి వున్నట్టుండి క్రింద పడిపోయాడు. కాళ్లు రెండూ బారజాపి తల అటూ ఇటూ ఆడిస్తున్నాడు గాలిలో!

ఊ... ఆ... అంటున్నాడు చిన్నగా!

అక్కడున్న వాళ్లు చుట్టూ మూగారు!

"ఒరే! ముసలయ్యా..." బిగ్గరగా అరిచాడు వలపతి!

"ఒరే! ముసలయ్యా! రా!రా! ఇటు" మళ్లీ అరిచాడు.

"అమ్మోరు పడింది" అన్నారెవరో గుంపులోంచి.

ముందు ఊగిన ఇద్దరాడవాళ్లు నింబడి దిక్కులు చూస్తున్నారు! వలపతి హడావిడి ఎక్కువైంది- డప్పులు వచ్చాయి అతనున్న దగ్గరకు!

అంతో ఇంతో చదువుకున్న వాడి మీద అమ్మోరు రావడంతో అందరూ ముక్కున వేలేసుకున్నారు.

ముసలయ్య భయంభయంగా వచ్చి నిల్చున్నాడు.

వలపతి ఊగుతున్నాడు. తలను కిందకు మీదకు తిప్పుతున్నాడు!

"ఏరా! ముసలయ్యా! నేను మేకపిల్లనడిగానట్రా... ఏవరను కున్నావురా! నేనేరా... ఆ మేకపిల్లని- మీ ఇంటికొచ్చా- నీ సంగతి చూస్తా నా... నిన్ను బూడిద చేస్తా నా- ఊ... ఆ" అంటూ కళ్ళు విచిత్రంగా తిప్పుతున్నాడు వలపతి.

ముసలయ్య గజగజ వణికిపోతున్నాడు!

"క్షమించు తల్లీ- నేను కనుక్కోలేకపోయాను- మన్నించు తల్లీ..." సాష్టాంగపడి పోయాడు వలపతి ఎదురుగా!

"పోరా-పో- నన్ను ప్రేమతో నీ ఇంట్లో పెంచుకోరా..."

"సాంబ్రాణి ధూపం వెయ్యండి" అన్నారెవరో. తెచ్చి వేశారు.

వలపతి మెల్లగా కళ్ళు తెరిచాడు.

"ఏమైంది" అడిగాడు చుట్టూ వున్న వాళ్ళని చూసి. నేను చేయి పట్టుకొని పైకి లేపాను.

ముసలయ్య వడివడిగా మేకపిల్లని తోలుకుపోతున్నాడు ఇంట్లోకి!

ఇంటికి చేరేసరికి- ముసలయ్య ఆ మేక పిల్ల దగ్గర కూర్చుని దాని నోటికి రావి రెమ్మల్ని అందిస్తున్నాడు ఆప్యాయంగా.

చిత్రం

ఆ రోజు అమ్మవారి కోసం చేసిన వంటకాలు మేక పిల్ల ముందు కుప్పబడి వున్నాయి.

వలపతి, నేనూ ఒకరినొకరం చూసుకొని నవ్వుకున్నాం.

మేకపిల్ల అర్థంకాని భాషలో నా వేపు చూసి నవ్వుగా 'మే' అంటూ అరిచింది.

## రోజూ రెండేసార్లు భోంచేయాలి

"రోజుకు మూడు సార్లు కడుపు నిండా తినడం కన్నా అంతే పోషక విలువలున్న ఆహారాన్ని రోజుకు పది పన్నెండు సార్లు తినడం మేలని కెనడియన్ శాస్త్రజ్ఞులు గుర్తించారు. ఒకే పరిమాణం గల ఆహారాన్ని పలు మార్లు తినడం వలన గుండె జబ్బులు రావని యూనివర్సిటీ ఆఫ్ టొరంటోలోని మెడిసిన్ ప్రొఫెసర్ డేవిడ్ జెన్‌కిన్స్ తెలియజేశారు" అని పత్రికలో వార్త వెలువడింది.

కానీ భారతీయ వైద్య విజ్ఞాన శాస్త్రమైన ఆయుర్వేదం సాధారణ నియమంగా ఆరోగ్యంగా వుండే మానవుడు తన జీర్ణ శక్తిననుసరించి రోజుకు రెండేసార్లు భోంచేయాలి. మధ్యలో ఏమీ తిన కూడదు అని ఆదేశిస్తోంది. ఆ ఆహారం కూడా కొంత ద్రవ రూపంగా వుండాలని తెలిపింది. మాటిమాటికి ఆహారం తీసుకోవడం వల్ల ఆహారాన్ని జీర్ణం చేసే అవయవాలకు విశ్రాంతి వుండదని, అందువల్ల అవి రోగగ్రస్తమవుతాయని ఆయుర్వేదం అభిప్రాయపడింది.

రాత్రిపూట తీసుకునే ఆహారం మధ్యాహ్నం తీసుకునే ఆహారం కంటే కొంత తక్కువగా వుండాలని, కొంత తేలికగా జీర్ణమయ్యేదిగా వుండాలని కూడా తెలిపింది ఆయుర్వేదం.

—ఆయుర్వేద శిరోమణి,
రాజరాజేశ్వరశర్మ,
విజయవాడ - 16

వుండాలని, ఇంటి పనులతో సరిపెట్టుకోవాలని బయట ముఖం చూడకూడదని ఆంక్షలు విధించేవాడు. ఒక్కొక్కప్పుడు కోపం వచ్చినప్పుడు భార్యను కొడుతూ కూడా వుండేవాడు. అయితే, రాఖేలి కూడా ఏమీ తక్కువ తినలేదు. భర్తకు ఎదురు తిరిగేది. ఒక సారైతే ముస్సోలిని బాగా ప్రొద్దుపోయిన తర్వాత చిత్తుగా త్రాగివస్తే "మరోసారి ఇలా చేస్తే నిన్ను చంపి నేను చస్తాను" అని బెదిరించేటప్పటికి రాఖేలి మొండి పట్టు ఎరిగిన ముస్సోలిని మళ్ళీ ఎప్పుడూ త్రాగి ఇంటికి రాలేదు. ముస్సోలినికి బయట ఎంతమంది ఉంపుడుగత్తెలు వున్నా చివరిదాకా రాఖేలితో బాగానే వున్నాడు.

ముస్సోలినికి ఇడా డాల్సర్ అనే ఉంపుడుగత్తె వలన ఒక కొడుకు కూడా కల్గుతాడు. ఈ కొడుకు రెండో ప్రపంచ యుద్ధంలో చనిపోయాడు. ఫాంటెజెస్ అనే పత్రికా రచయిత్రి కూడా ముస్సోలినికి ఉంపుడుగత్తెగా వుండేది. ముస్సోలిని ఇటలీ ప్రధానిగా వున్నప్పుడు తమ సమస్యలు చెప్పుకోడానికి స్త్రీలెవరైనా వస్తే అందులో అందమైన వారితో చెప్పి సుఖం పొంది వారి సమస్యలు వెంటనే పరిష్కరించేవాడు.

ముస్సోలిని ఉంపుడుగత్తెలందరిలోకీ క్లారా పెటాసి ప్రసిద్ధురాలు. ముస్సోలిని [illegible] గడిపాడు. ఆమెకు మంచి భవంతి ఒకటి కట్టించి [illegible] ఇచ్చాడు. అయితే, క్లారాపెటాసి ఇష్టపడి ఇచ్చాడని గాకుండా నిజంగానే ముస్సోలిని అంటే అమిత ప్రేమతో వుండేది. చివరకు ముస్సోలినితో పాటు దారుణమైన చావును కూడా సిద్ధపడింది.

ముస్సోలిని అధికారం అంతరించడంతో ముస్సోలిని, క్లారా పెటాసిలు ఇటలీ నుంచి పారిపోయి స్విట్జర్లాండు సరిహద్దులో ఒక వ్యవసాయ క్షేత్రంలో దాక్కున్నారు. ఇటలీ విముక్తి సైన్యం వీరిద్దర్నీ పట్టుకొని జుట్టు పట్టుకొని ఈడ్చుకు వచ్చి బహిరంగ ప్రదేశంలో కాల్చి చంపినమీదట వీరి శవాల్ని తలక్రిందులుగా వేళ్ళాడ దీసి ప్రదర్శించారు.

వేమూరి [illegible]